క్లుప్తంగా

నేడు పెన్షనర్ల దినోత్సవం

టెక్కలి: స్థానిక విశ్రాంత ఉద్యోగుల సంఘం భవనంలో పెన్షనర్ల దినోత్సవాన్ని ఆదివారం నిర్వహించనున్నట్లు ఆ సంఘం అధ్యక్షుడు రోణంకి రామచంద్రరావు, కోశాధికారి బి.అయ్యబాబు, ప్రధాన కార్యదర్శి కె.ధనుంజయ రావు శనివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి నిర్వహించనున్న కార్యక్రమానికి టెక్కలి, సంతబొమ్మాళి, నందిగాం మండలాల పరిధిలోని విశ్రాంత ఉద్యోగులు హాజరవ్వాలని కోరారు.

కవిటి: స్థానిక విశ్రాంత ఉద్యోగుల సంఘం భవనం వద్ద జాతీయ పెన్షనర్ల దినోత్సవ ప్రత్యేక సమావేశాన్ని ఆదివారం నిర్వహించనున్నట్లు మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గొండ్యాల జానకిరామయ్య, బందరు ఉమామహేశ్వరరావులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సభ్యులంతా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

నియామక పత్రం అందజేత



నియామకపత్రం అందజేస్తున్న నాయకులు

టెక్కలి: మండలంలోని పోలవరం గ్రామ సచివాలయం పరిధిలో కొత్తగా నియామకమైన గ్రామ వలంటీర్ అనుపోజు మౌనికకు శనివారం నియామక పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ డి.కూర్మారావు, జేసీఎస్ ఇన్‌చార్జి ఎస్.మోహన్, నాయకులు బి.డిల్లేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి రామ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ భద్రత కల్పించాలి



ఎంఈవోకి వినతిపత్రం అందజేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు

వజ్రపుకొత్తూరు రూరల్: ఏళ్ల తరబడి ఏపీ విద్యాశాఖ సమగ్ర శిక్ష కాంట్రాక్టు అండ్ అవుట్ సోర్సింగ్ విధానంలో విధులు నిర్వహిస్తున్న తమకు ప్రభుత్వం రెగ్యులర్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని సమగ్ర శిక్ష ఉద్యోగులు కోరారు. ఈ మేరకు మండల విద్యా వనరుల కేంద్రంలో ఎంఈవో దాశరథికి వినతిపత్రం శనివారం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అధికారులు, ఉపాధ్యాయులతో పాటు తాము కూడా విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. తమ సేవలను ప్రభుత్వం గుర్తించి వేతాలను పెంచాలని కోరారు. కార్యక్రమంలో కాంట్రాక్టు అండ్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు ఎ.కృష్ణారావు, బి.భారతి, ఎన్.లక్ష్మీనారాయణ, జి.లలిత, ధనలక్ష్మి, కె.గోపాలరావు, జి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

కృష్ణారావుకు సన్మానం



కృష్ణారావును సన్మానిస్తున్న దృశ్యం

నందిగాం: ఈనెల 14, 15 తేదీల్లో విజయవాడలోని రాష్ట్రస్థాయి కళా ఉత్సవాలల్లో భాగంగా ఉపాధ్యాయు విభాగంలో నవరసాలు ప్రదర్శించి ఏకపాత్రాభినయం ప్రదర్శించిన లఖిదాసుపురం ఉన్నత పాఠశాల హెచ్‌ఎం చిలుకు కృష్ణారావును ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయు విభాగంలో కృష్ణారావును ఎస్‌సీఈఆర్‌టీ డైరెక్టర్ ప్రతాపరెడ్డి శనివారం శాలువతో సత్కరించి, ప్రశంసాపత్రం అందజేశారు.

లోపాలు సరిదిద్దుకుంటే భవిష్యత్



మాట్లాడుతున్న రాంబుడ్డి

పలాస: లోపాలను సరిదిద్దుకుంటే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని వ్యక్తిత్వ వికాస నిపుణుడు రాంబుడ్డి గణపతి అన్నారు. మండలంలోని రంగోయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాగృతి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యక్తిత్వ వికాస కార్యక్రమం శనివారం నిర్వహించారు. హెచ్‌ఎం టి.హేమారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పీసీ చైర్మన్ అప్పలస్వామి తదితరులు పాల్గొన్నారు.

భవిష్యత్ బాగుండాలంటే...

సీఎం జగనే కావాలి

రాష్ట్ర ప్రజల భవిష్యత్ బాగుండాలంటే ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఉండాలని ప్రజాప్రతినిధులు, అధికారులు అన్నారు. 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాన్ని ఇచ్ఛాపురం, పలాస, టెక్కలి నియోజకవర్గాల్లోని పలు గ్రామాల్లో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రానికి జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఎందుకు అవసరమో వివరించారు. ఆయన హయాంలో జరిగిన అభివృద్ధి, ప్రజలకు చేకూరిన లబ్ధి తెలియజేశారు. మరోసారి జగన్‌కు మద్దతివ్వాలని కోరారు.

– సాక్షి నెట్‌వర్క్



కవిటి: సీహెచ్ కపాసుకుద్దిలో పోస్టర్ ఆవిష్కరిస్తున్న పిరియా సాయిరాజ్



కంచిలి: చంద్రుపుట్టుగలో స్థానికులతో మాట్లాడుతున్న ఎంపీపీ దేవదాస్‌రెడ్డి తదితరులు



పలాస: టెక్కలిపట్నంలో మాట్లాడుతున్న ఎంపీపీ ఉంగ ప్రవీణ



ఇచ్ఛాపురం రూరల్: కొఠారీలో స్థానికులతో గృహ సారథులు

హౌసింగ్ ఏఈపై అసహనం

- బిల్లులు చెల్లించకపోవడంపై ఆగ్రహం
- నజావుగా మండల పరిషత్ సమావేశం



హౌసింగ్ ఏఈపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న సభ్యులు

సంతబొమ్మాళి: ఎన్నిసార్లు సాధారణ సర్వసభ్య సమావేశాలు జరిగినా హౌసింగ్ ఏఈ నరసింహరావు తీరు మారకపోవడంతో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు అసహనం వ్యక్తం చేశారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మేరుగు రాజేశ్వరి అధ్యక్షతన మండల పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం శనివారం నిర్వహించారు. ఇళ్ల బిల్లులు చెల్లించకపోవడంతో హౌసింగ్ ఏఈపై సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సిమెంట్, ఇసుక ఇచ్చి బిల్లులు ఎందుకు చెల్లించడం లేదని నౌపడ ఎంపీటీసీ బి.సుధాకర్ ప్రశ్నించారు. ప్రతీ సర్వసభ్య సమావేశంలోనూ బిల్లుల చెల్లింపులపై ప్రశ్నించినా ఎందుకు చెల్లించడం లేదని, లబ్ధిదారులు కమీషన్ ఇవ్వడం లేదని బిల్లులు ఇవ్వరా అంటు సభ్యులు ధ్వజమెత్తారు. హౌసింగ్ ఏఈ తీరుపై విసుగు చెందిన సభ్యులు సభకు సమస్కారం పెట్టి సభ నుంచి వెళ్లిపోయారు. పంచాయతీ రాజ్‌పై జరిగిన చర్చలో మండలంలో 56 సచివాలయాలు, రైతు భరోసా, వెల్‌నెస్ సెంటర్లు మంజూరయ్యాయని, ఇందులో 17 భవనాలు ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయని పంచాయతీ రాజ్ జేఈ విష్ణుప్రియ తెలిపారు. సంతబొమ్మాళి గ్రామంలోని వెలమలవీధి, దమ్ములవీధిలో ఏర్పాటు చేసిన ఇంటింటికీ కుళాయిలకి తాగునీరు రావడం లేదని సభ్యులు సభ దృష్టికి తీసుకొచ్చారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ పాల వసంతరెడ్డి, పీఏసీఎస్ అధ్యక్షుడు కెల్లి జగన్నాయకులు, వైస్ ఎంపీపీ నక్క చింతామణి, ఎంపీడీవో ప్రేమలీల తదితరులు పాల్గొన్నారు.

సీఎం గురించి మాట్లాడే అర్హత వజ్జకు లేదు

- పలాసకు చంద్రబాబు చేసిన మేలేంటి..?
- వైఎస్సార్‌సీపీ నాయకుల మండిపాటు



సమావేశంలో మాట్లాడుతున్న చిట్టిబాబు, ఉంగ ప్రవీణ తదితరులు

పలాస: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, మంత్రి సీదిరి అప్పలరాజు గురించి మాట్లాడే అర్హత పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ వజ్జ బాబూరావుకు లేదని పలాస పీఏసీఎస్ అధ్యక్షుడు, వైఎస్సార్‌సీపీ మండల కమిటీ అధ్యక్షుడు పైల చిట్టిబాబు, పలాస ఎంపీపీ ఉంగ ప్రవీణ అన్నారు. మండలంలోని టెక్కలిపట్నంలో శనివారం వారు మాట్లాడుతూ.. 14 ఏళ్ల పాలనలో చంద్రబాబు నాయుడు పలాసకు చేసిన మేలేంటో చెప్పాలని డిమాండ్ చేశారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో కిడ్నీ రీసెర్చ్ సెంటర్‌తో పాటు వైఎస్సార్ సుజల ధార ప్రాజెక్టుల పనులు ప్రారంభించి, పూర్తి చేయడం జరిగిందన్నారు. మంత్రి అప్పలరాజు చొరవతో ఉద్దానం ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూరిందని పేర్కొన్నారు. ఇప్పటికైనా టీడీపీ నాయకులు అసత్య ఆరోపణలు చేయడం మానుకోవాలని, లేదంటే ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు. సమావేశంలో వైఎస్సార్‌సీపీ నాయకుడు మచ్చ ధనరాజు, సచివాలయాల కన్వీనర్ దువ్వాడ రవి, అధికార ప్రతినిధి బమ్మిడి దుర్యోధనరావు, పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు చింతాడ మాధవరావు, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు కొర్ల సంతోష్, బొడ్డపాడు సర్పంచ్ తామాడ మదన్, సూర్య, షణ్ముఖ, మోహన్, రామ్‌నరేష్ తదితరులు పాల్గొన్నారు.

వైజ్ఞానిక ప్రదర్శనలతో సృజనాత్మకత



సైన్స్ ఎగ్జిబిషన్ పరిశీలిస్తున్న రామకృష్ణ తదితరులు



విజేతలకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

కవిటి: విద్యార్థులు విద్యా వైజ్ఞానిక ప్రదర్శనల్లో పాల్గొనడం ద్వారా వారిలో సృజనాత్మకత వృద్ధి చెందుతుందని హెచ్‌ఎం సనపల రామకృష్ణ అన్నారు. మండలంలోని బొరివంక ఉన్నత పాఠశాలలో మండల స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ శనివారం నిర్వహించారు. దీనిలో భాగంగా రాజపురం బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రథమ స్థానం సాధించి జిల్లాస్థాయికి ఎంపికయ్యారు. వ్యక్తిగత ప్రాజెక్ట్ విభాగంలో బొరివంక పాఠశాల జిల్లాస్థాయికి ఎంపికైనట్లు నిర్వాహక సభ్యులు తెలిపారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు.

'పనులు ఆమోదం పొందాలి'



ఉపాధి పనులు పరిశీలిస్తున్న ఏపీడీ శ్రీనివాసరెడ్డి

కవిటి: సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో లేబర్ బడ్జెట్ గుర్తింపు, వాటి ఆమోదాలు తక్షణమే పొందేవిధంగా సిబ్బంది చర్యలు తీసుకోవాలని క్లస్టర్ ఏపీడీ సీహెచ్ శ్రీనివాసరెడ్డి అన్నారు. మండలంలోని చిన్న ఎర్రగోవిందపుట్టుగలో ఉపాధి పనులను శనివారం ఆయన పరిశీలించారు. పని ప్రదేశంలో వేతనదారులకు పలు సూచనలు చేశారు. అనంతరం ఉపాధి కార్యాలయంలో సిబ్బందితో సమావేశమయ్యారు. పనులు గుర్తించి వాటికి సకాలంలో ఆమోదం పొందాల్సి ఉంటుందన్నారు.

రేషన్ సరుకులు స్వాధీనం



అంగన్‌వాడీ కేంద్రం తెరుస్తున్న అధికారులు

ఇచ్ఛాపురం: అంగన్‌వాడీ కార్యకర్తలు సమ్మెబాట పట్టిన నేపథ్యంలో మున్సిపాలిటీ పరిధి 17వ వార్డులోని అంగన్‌వాడీ కేంద్రం తాళాలను ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సుజాత ఆధ్వర్యంలో పగలుగొట్టి అందులోని రేషన్ సరుకులను మున్సిపల్ కమిషనర్ ఎన్.రమేష్ స్వాధీనం చేసుకున్నారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, మహిళా పోలీసు తదితరులు పాల్గొన్నారు.

ఎంఈవోకు వినతిపత్రం



ఎంఈవోకు వినతిపత్రం అందజేస్తున్న ఉద్యోగులు

పలాస: తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మండల విద్యాశాఖాధికారి శ్రీనివాసరావుకు సమగ్ర శిక్షా ఉద్యోగులు శనివారం వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎంఐఎస్ పి.బాలరాజు, శివ, సీఆర్ఎంటీ యు.అప్పలరాజు, శంకర్, ఉష, సునీల్, కేశవ, దుర్యోధన, శేషగిరి తదితరులు పాల్గొన్నారు.

జాయింట్ సెక్రటరీగా విజయ్‌కుమార్



ప్రత్తి విజయ్‌కుమార్



నీలాపు ఢిల్లి

ఇచ్ఛాపురం: వైఎస్సార్‌సీపీ రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ సెల్ జాయింట్ సెక్రటరీగా స్థానిక మున్సిపల్ కో–ఆప్షన్ సభ్యుడు ప్రత్తి విజయ్ కుమార్‌ని నియమిస్తూ పార్టీ కార్యాలయం నుంచి ఆదేశాలు విడుదల చేశారు. అలాగే జిల్లా బీసీ సెల్ జనరల్ సెక్రటరీగా పట్టణానికి చెందిన 14వ వార్డు మాజీ కౌన్సిలర్ నీలాపు ఢిల్లిని నియమించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రానున్న ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి చేస్తామని తెలియజేశారు.

500 మందికి కళ్లద్దాల పంపిణీ



రోగులకు కళ్లద్దాలు అందజేస్తున్న శ్రీనివాసరావు తదితరులు

సోంపేట: స్థానిక రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో 500 మంది రోగులకు శనివారం కళ్లద్దాలు పంపిణీ చేశారు. ఇటీవల రోటరీ క్లబ్ సౌజన్యంతో ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని నిర్వహించారు. దీనిలో భాగంగా 500 మందికి కళ్లద్దాలు అవసరం ఉన్నట్లు వైద్యులు గుర్తించారు. దీంతో రూ.5 లక్షల వ్యయంతో రోటరీ క్లబ్ అధ్యక్షుడు దుద్ది శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కళ్లద్దాలు వితరణగా అందజేశారు. కార్యక్రమంలో రోటరీ ప్రతినిధులు పి.కృష్ణారావు, కె.రవికుమార్, వై.మోహనరావు, జి.వెంకటరమణ, దున్న రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికీ తాగునీరు



పనులు ప్రారంభిస్తున్న పురుషోత్తమరెడ్డి

ఇచ్ఛాపురం రూరల్: ప్రతి ఇంటికీ సురక్షిత తాగునీరు అందజేయడమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని జేసీఎస్ కన్వీనర్ ఆశి పురుషోత్తమరెడ్డి అన్నారు. మండలంలోని జగన్నాథపురం గ్రామంలో జల్ జీవన్ మిషన్ ఆధ్వర్యంలో ఇంటింటికీ కుళాయి పథకం పనులను శనివారం ప్రారంభించారు. ఉద్దానం ప్రాంతంలో కిడ్నీ వ్యాధుల నుంచి ప్రజలను రక్షించేందుకు ఈ పథకం ఎంతగానో దోహదపడుతుందన్నారు.

జగనన్న లే అవుట్ పరిశీలన



ఇళ్ల నిర్మాణాలను పరిశీలిస్తున్న అధికారులు

మందస: ప్రభుత్వ నిర్దేశిత లక్ష్యాలను నెరవేర్చడానికి కృషి చేస్తున్నట్లు ఎంపీడీవో వాయలపల్లి తిరుమలరావు, హౌసింగ్ ఏఈ గార రామ్మోహనరావు అన్నారు. మండలంలోని జగనన్న లేఅవుట్లను శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మెగా కంప్లీట్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని, వివిధ దశల్లో ఉన్న 859 ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయనున్నామని తెలియజేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు జనవరి 31లోగా మందస మండల లక్ష్యాలను పూర్తి చేస్తామన్నారు. లబ్ధిదారులకు మంజూరైన ప్రతీ ఇంటి నిర్మాణాన్ని పూర్తి చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో సచివాలయం సిబ్బంది, గ్రామ వలంటీర్లు కూడా సమన్వయం చేసుకుంటూ పనిచేసి, ప్రభుత్వ లక్ష్యాలను చేరుకోవాలన్నారు. అదేవిధంగా జగనన్న లేఅవుట్లలో జరుగుతున్న సోక్‌పిట్స్, ఐహెచ్ఎల్స్ నిర్మాణాలను కూడా ఎంపీడీవో, ఏఈ తనిఖీ చేశారు. కార్యక్రమంలో హౌసింగ్ వర్క్స్ ఇన్‌స్పెక్టర్ పైల సతీష్‌కుమార్, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు ఎస్.నవీన్, ఎస్.కాళిదాసు తదితరులు పాల్గొన్నారు.

షేక్ సాబ్జీకి నివాళి



షేక్ సాబ్జీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

నందిగాం: ఘోర రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన ఉద్యమ నేత, పీడీఎఫ్ ఎమ్మెల్సీ, మాజీ ఏపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు షేక్ సాబ్జీకు నందిగాం యూటీఎఫ్ మండలశాఖ ఆధ్వర్యంలో శనివారం నివాళులర్పించారు. యూటీఎఫ్ మండల శాఖ అధ్యక్షుడు కుమార స్వామి ఆధ్వర్యంలో స్థానిక ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఉపాధ్యాయులకు ఆయన చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో వై.గణపతిరావు, వజ్జ సింహాచలం, జె.చంద్రశేఖరరావు, బాలక శంకరరావు, అప్పలస్వామి, సురేష్, ధర్మారావు, రమేష్, సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

వజ్రపుకొత్తూరు రూరల్: ఉపాధ్యాయ ఎమ్మెల్సీ షేక్ సాబ్జి ఆకాల మరణం తీరని లోటని ఏపీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ బల్లా చిట్టిబాబు అన్నారు. మండలంలోని వజ్రపుకొత్తూరులో ఏపీటీఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి కె.జయరాం అధ్యక్షతన సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఆయన కార్మిక, కర్షక, ఉపాధ్యాయుల సమస్యలపై అలుపెరగని పోరాటం చేశారన్నారు. కార్యక్రమంలో గున్న సుభాష్, కె.వెంకటరావు, తులసీరావు, రామచంద్రుడు, తులసీ, మీనాక్షి, ఢిల్లేశ్వరరావు తదితరులు ఉన్నారు.

కాశీబుగ్గ: పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధి కాశీబుగ్గలో ఎమ్మెల్సీ షేక్ షాబ్జి సంతాప కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా సమగ్ర శిక్షా ఎంఐఎస్ కో–ఆర్డినేటర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోతనపల్లి బాలరాజు ఆధ్వర్యంలో జరిగింది. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పి.మురళీకృష్ణ, ప్రధాన కార్యదర్శి జె.శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు ఎస్.గౌరీ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో ధనుర్ సంక్రమణ పూజలు



సోంపేట: పూజలందుకుంటున్న సోమపోలమాంబ



ఇచ్ఛాపురం రూరల్: కేశుపురంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు

ఇచ్ఛాపురం రూరల్: మండలంలోని కేశుపురం ముత్యాలమ్మ ఆలయం, తిప్పనపుట్టుగ గ్రామ దేవత, మండపల్లి గార పోలమ్మ ఆలయంలో ధనుర్ సంక్రమణం పురస్కరించుకొని శనివారం భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఆలయాల్లో అన్న సమారాధనతో పాటు భజనా కాలాక్షేపాన్ని నిర్వహించారు.

సోంపేట: పట్టణంలోని సోమపోలమాంబ దేవాలయంలో ధనుర్ సంక్రమణ పూజలు ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేపట్టారు. పరిసర గ్రామాల భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్న ప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు.

వెంకన్నకు ప్రత్యేక పూజలు



నారాయణ తిరుమలలో వేంకటేశ్వరునికి పూజలు



పూజల్లో పాల్గొన్న భక్తులు



దూదివారి కోవెలలో తులసీమాల అలంకరణలో వేంకటేశ్వరుడు

శ్రీకాకుళం కల్చరల్: శ్రీకాకుళం నగరంలోని గుజరాతీపేటలో ఉత్తరాంధ్ర తిరుమల కొండగా పేరొందిన నారాయణ తిరుమల కొండపై వెలసిన వేంకటేశ్వరుని ఆలయంలో మార్గశిర మాస శనివారం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారికి ప్రత్యేక అష్టోత్తర శతనామాలతో పూజలు, ప్రత్యేక దర్శనాలు, ఉచిత దర్శనాల భక్తులతో ఆలయం రద్దీగా మారింది. ఆలయ అర్చకులు గురుగుబెల్లి శ్రీనివాసులు భక్తుల గోత్రనామాలతో అర్చనలు చేయించి, పూజలు జరిపించారు. శ్రీవేంకట రామానుజ సేవాదళం ఆధ్వర్యంలో సామూహిక విష్ణు సహస్రనామ పారాయణ చేపట్టారు.

తులసీమాల అలంకరణ

చిన్నబజారులోని దూదివారి వేంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామివారిని తులసీ మాలలతో అలంకరణ చేశారు. ఆలయ అర్చకులు శ్రీనివాసాచార్యులు ఆధ్వర్యంలో అష్టోత్తర శతనామాలతో అర్చనలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకున్నారు.